శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బాబు రాకకు సర్వం సిద్ధం- వీపీఆర్ టీడీపీలోకి ముహూర్తం ఫిక్స్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీ కండువా కప్పుకోవడానికి ముహూర్తం ఫిక్స్ అయింది. మార్చి2వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకోనున్నారు. నెల్లూరు కనపర్తిపాడు వద్ద గల వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో చంద్రబాబునాయుడు రాకకు కావాల్సిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాట్లు పరిశీలించారు. చంద్రబాబు సమక్షంలో వేమిరెడ్డితో పాటు పలువురు ముఖ్య వైసీపీ జిల్లా నేతలు టీడీపీ కండువా కప్పుకొని ఉన్నారు. నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## అపోలో నందు కనెక్టెడ్ కేర్ సేవలు



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్య** తమ ఆసుపత్రి నందు అత్యంత అధునాతనమైన టెక్నాలజీతో కూడిన కనెక్టెడ్ కేర్ వైద్యసేవలు ప్రారంభించామని అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్ తెలిపాడు. రోగులు మెరుగైన వైద్యంకోసం కనెక్టెడ్ కేర్ సేవలు ప్రారంభించిన సందర్భంగా మంగళవారం చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో అపోలో ఆసుపత్రిలో శ్రీరామ్‌సతీష్ మాట్లాడారు. రోగులను చేర్చుకున్న తరువాత ఆసుపత్రి వెలుపల ఉన్నప్పుడు కూడా ఆ రోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు నూతన టెక్నాలజీతో కూడిన వైద్య యంత్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ యంత్రాలు నిరంతరం రోగియొక్క బీపి, గుండె పనితీరు (ఈసీజి), పల్స్(నాడీ కొట్టుకోవడం) లాంటి అనేక లక్షణాలను గుర్తించి ఏమైనా తేడాలు ఉంటే ఎప్పటికప్పుడు డాక్టర్లకు తగు సమాచారం వెంటనే అందిస్తాయన్నారు. ఈ యంత్రాలు డాక్టర్ల ఫోనులతో అనుసంధానం అయిఉంటాయని డోజీబెడ్, లైఫ్‌సైన్స్‌లకు దీనిద్వారా ముందస్తుగా రోగి ఆరోగ్య పరిస్థితి క్షీణించకుండా డాక్టర్లు రోగి వద్దకు వచ్చి అతనిని కాపాడే పరిస్థితులను గణనీయంగా పెంచుకోవచ్చున్నారు. ఈ నూతన టెక్నాలజీని తెలుగురాష్ట్రాల్లో తొలిసారిగా అపోలో యాజమాన్యం మాత్రమే ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే 20అపోలో యూనిట్లలో 1250పడకలకు ఈ నూతన కనెక్టెడ్ కేర్ సేవలను అనుసంధానం చేశామన్నారు. ఈ టెక్నాలజీలో డోజీబెడ్, లైఫ్‌సైన్స్ స్టిక్కర్‌లాంటి యంత్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయన్నారు. లైఫ్‌సైన్స్ స్టిక్కర్ గుండెపై పెట్టుకోవచ్చని, ఆ రోగి ఇంట్లో ఉన్నా ఆరోగి స్థితిగతులు వైద్యుడి ఎప్పటికప్పుడు మొబైల్ ఫోనులో చూసుకుంటామని వెల్లడించాడు. ఈ యంత్రాలతో వైద్యులు రోగి ఉన్నచోట లేకున్నా వెంటనే వారికి సైతం రోగి అప్‌డేట్‌ని అందిస్తాయని తెలిపాడు. ఈ యంత్రాలు తెలుగురాష్ట్రాల్లో మరెక్కడాలేవని ఆయన వివరించాడు. ఈ సమావేశంలో చీఫ్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ ఏకె చక్రవర్తి, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి, ఆ ఆసుపత్రి యూనిట్‌హెడ్ బాలరాజు, కస్టమర్ సక్సస్ లీడ్ ఆర్ గీతిక, డోజీ కీ అకౌంట్ మేనేజర్ ధనుంజయ, హాస్పిటల్ సపోర్టింగ్ ఎగ్జిక్యూటివ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని స్కూల్ విద్యార్థిని మృతి



**సంగం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చేసు కుంది. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న గుండాల సం ధ్య పాఠశాల వదిలిన వెంటనే ఇంటికి వెళ్లేం దుకు రోడ్డు దాటుతుండగా నెల్లూరు నుండి సంగం వైపు వెళుతున్న కారు వేగంగా ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రమైన గాయా లైన ఆ విద్యార్థిని వెంటనే బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు సంధ్య మృతి చెందింది. అప్పటి దాకా చలాకీగా నవ్వుతు ఆడుకుంటు ఉన్న సంధ్య మృతి చెందడంతో గ్రామం లో విషాధాచాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జునరెడ్డి బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు చేరుకొని వివరాలు సేక రించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన మార్కెటింగ్ అధికారి



**ఉదయగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్కెటింగ్ ఆడిట్ అధికారి సిఆర్. హరివర్మ తనిఖీలు నిర్వహించారు. ఈ మధ్య జరిగిన క్రయ విక్రయాలపై నవోదయా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన క్రయవిక్రయాలపట్ల సిబ్బంది తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వారికి సలహా ఇచ్చామని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన క్రయవిక్రయదారులతో సత్‌సంబంధాలను కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న విజయరాణి పనితీరును ఆయన అభినందించారు. అంతే కాకుండా సొంతనిధులను వెచ్చించి దాతల సహాయంతో పాడుబడిన రిజిస్ట్రర్ కార్యాలయాన్ని అన్ని వసతులు ఉండే విధంగా సుందరీకరించడంపై ఆమెకు అభినందనలు తెలియజేశారు. కార్యాలయానికి వచ్చిన క్రయ విక్రయదారులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకునే జాగ్రత్తలను బట్టి ఆమెను ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రఘు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్.ఓ.వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2024 సంవత్సరానికి సంబంధించిన నెల్లూరు సిటీ-117 అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని అంశాలను ప్రతిపాదించగా అందుకు ఆర్.ఓ సానుకూలంగా స్పందించారు. ఇటీవల వివిధ అరోపరణలపై ఆర్‌ఓ తీసుకున్న చర్యలపై వివరణలతో కూడాన సమాధానం ఇచ్చారు. అన్ని ఓటర్ల దరఖాస్తులు పారదర్శకంగా విచారించి కేంద్ర ఎన్నికల నిర్ధేశించిన సూచనల మేరకు సవరణలు చేపడుతున్నామని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశ్శారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ ప్రతినిధులు భువనేశ్వరి ప్రాసద్, హరికృష్ణ, పూజిత్ ఎన్నికల విభాగం చక్రపాణి పాల్గొన్నారు.

## బంగారు చీరతో దర్శనమిచ్చిన అమ్మవారు



**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి దేవస్థాన ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారు బంగారు చీరతో భక్తులకు దర్శనమిచ్చారు. పూ లంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వాసవీ కోలాట భక్త బృందం వారిచే చేపట్టిన కోలాటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## ఉద్యోగులమీద అనవసరంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి




**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఆర్‌టిసి ఉద్యోగుల, మహిళా ఉద్యోగుల కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ఉద్యమంలో భాగంగా ఈరోజు ఈ రోజు నెల్లూరు ఎన్‌జీఓస్ అసోసియేషన్ భవనంలో ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులమీద అనవసరంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆదేవిధంగా మాకు రావాల్సిన న్యాయమైన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులపట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంవలన, అదేవిధంగా ఉద్యోగులుగా మేము ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఉద్యోగులుగా మాకు రావాల్సిన న్యాయమైన, మేము దాచుకున్న జీపిఎఫ్, ఏపీజీఎల్ ఐ, డబ్బులు 11వ పీఆర్‌సి పెండింగ్ బకాయిలు అయిన డిఎ ఎరియర్స్, మాకు రావాల్సిన డిఏలు ఆగిపోయి 3సరెండర్ లీవ్ డబ్బులు, మెడికల్ రీయంబర్స్మెంట్ డబ్బులు అదేవిధంగా గంతలో ఇస్తున్న అదనపు క్వాంటమ్ 70సంవత్సరాలకు 10శాతం 75సంవత్సరాలకు 15శాతం ముఖ్యమంత్రి 2018లో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలైన సీపీఎస్ ఉద్యోగులను ఓపి ఎస్ ఉద్యోగులుగా చేస్తున్నారు కానీ దానీమీద ఇప్పటికి ఎటువంటి నిర్ణయం రాలేదని అదేవిధంగా రెగ్యులరైజ్ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆగస్టు 21, 2023 మా రాష్ట్రసభలో మాట ఇచ్చారు. కానీ ఇంతవరకు రెగ్యులరైజ్ విషయంలో ఎటువంటి పురోగతి కనిపించడంలేదని, మరీ ముఖ్యమంత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంపు చేసి వారిని కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా చేయాలని, ఇప్పటికీ పీఆర్సీ కమిషనర్‌ను నియమించి నెలలు గడుస్తున్నా సెక్రటేరియట్ నందు కమీషనర్‌కి వారి సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించలేదని, నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు నాయుడు, వెంకటస్వామి ల ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, అన్నిశాఖల ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్లైన్ శిక్షణలో పాల్గొన్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వారి కార్యాలయం మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్లైన్ ద్వారా ఎన్నికల శిక్షణ నిర్వహించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగంలో రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్‌మర్మత్ పాల్గొన్నారు. శిక్షణలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైవలెన్స్ టీమ్స్, నగర డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి, టిపిఆర్ఓ ప్రసాద్, ప్లానింగ్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను పర్యవేక్షించండి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం 117పరిధిలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను సంబంధింత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఓ కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సెక్టర్ ఆఫీసర్స్, సెక్టర్ పోలీస్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ, పటిష్టమైన ఏర్పాట్లతో పాటు, అల్లర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తుల వివరాలను ముందుగానే సేకరించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున అన్ని కేంద్రాల్లో అధికారులు సందర్శించేందుకు వీలుగా నిర్దిష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం అన్ని కేంద్రాల్లో వీల్‌చైర్లు, ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏఈఆర్ఓలు దేవికుమారి, వెంకటేశ్వరరావు, టిపిఆర్ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోండి

**నెల్లూరుకార్పొరేషన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన వారందరూ నమోదు చేసుకుని, ఓటర్లంతా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఈ.ఆర్ఓ సిటీ ప్లానర్ దేవికుమారీ కోరారు. ఓటర్ల నమోదు అవగాహన కోసం 10ప్రచార వాహనాలు, బైక్ ర్యాలీ ద్వారా మంగళవారం వి.ఆర్ కళాశాల మైదానం నుండి ఏ.ఈ.ఆర్.ఓ జెండా ఊపి ప్రారంభించా రు. గాంధీ బొమ్మ, కనకమహల్ సెంటర్, బోసుబొమ్మ సెంటర్, సుబేదార్ పేటరోడ్డు, సం తపేట, పాతమున్సిపల్ ఆఫీస్, డికె మహిళా కళాశాల, బారా షహీద్ దర్గా, నగరపాలకసంస్థ మీదుగా సాగిన ఈ బైకు ర్యాలీలో నగరపాలక సం స్థ సిబ్బంది, ఎన్నికల విభాగం సిబ్బంది ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిటీ నియో జకవర్గ 117 ఆర్ఓ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదే శాల మేరకు వివిధ ఓటర్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ప్రచార వాహనాలతో ఓటరు నమోదుపై పెంచుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 70ప్రచార వాహనాలతో పాటు ఓటరు అవగాహన క్యాంపులను నగర వ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. ఈ ర్యాలీలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, ప్లానింగ్ సిబ్బంది, సూ పర్వైజర్లు, బి.ఎల్.ఓలు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




## నగరాన్ని నంబర్ వన్‌గా చేస్తా



నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం ఈ దేశంలోనే నెల్లూరు నగరాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ అన్నాడు. మంగళవారం నగరంలోని 49, 3వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో నారాయణ తిరుగులేని మెజార్టీతో గెలవాలని ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నాడు. అలాగే నెల్లూరు జిల్లాలో పదికి పది ఎమ్మెల్యే సీట్లను గెలుస్తామని తెలిపాడు. నేను అధికారంలోకి రాగానే మొదట ఆగిపోయిన పనులను పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చాడు. అదేవిధంగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీలో ప్రజ లు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్య లన్నింటినీ కూడా పరిష్కరిస్తా నన్నాడు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## అధినేత నిర్ణయాన్ని అందరూ గౌరవించాల్సిందే



-ఆశావాహులు నిరాశ చెందాల్సిన అవసరం లేదు
-స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు 40శాతం సీట్లు
-ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి
-జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌వెల్లడి

**నెల్లూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో పోటీ చేసే తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల ఎంపిక విషయంలో తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని అందరూ గౌరవించి పాటించాల్సిందేనని జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక డిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జిల్లాలోనిఅన్నీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, చిరంజీవి యువత నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోని ప్రజలు వైకాపా పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అభివృద్ధి లేక ప్రజలు వలన వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో తమ పార్టీ అధినేతపవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ ఓటును చీల్చకూడదనే దూర దృష్టితో తమ అధినేత అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి వ్యవహరిస్తున్నారన్నారు. ఈ క్రమంలో జిల్లాలోని ఆశావాహులకు సీట్లు రాకపోవటం జరిగిఉండవచ్చున్నారు. అంతేకా ఉద్దేశ్యపూర్వకంగా ఎ ఒక్కరిని పక్కన పెట్టే అవకాశం లేదన్నారు. సీట్లు రాలేదని ఆశావాహులు తీవ్ర నిరాశల్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అధినేత నిర్ణయాన్ని అందరం అర్థం చేసుకుని ముందుకు సాగాలని, జిల్లాలో ఆశావాహులతో మాట్లాడి వారికి కూడా కలుపుకుని ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు కృషిచేస్తామన్నారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు విషయంలో మనస్థాపాలను పక్కనపెట్టాలని రానున్న స్థానికసంస్థలు, కార్పోరేషన్ ఎన్నికల్లో ఇరుపార్టీలో అధినేతలతో చర్చించి 40శాతానికి పైగా సీట్లు సాధించేందుకు కృషిచేస్తామన్నారు. నాయకులు అందరికి న్యాయం చేసేందుకు శక్తి వంచన లేకుండా పాటుపడతామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అధినేత నిర్ణయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని, పార్టీని క్షేత్రస్థాయినుండి బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనవసరమైన ఆందోళణను అంరదూ పక్కనపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఆత్మకూరు ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీదర్, సూళ్లూరుపేట ఇన్‌చార్జ్ ప్రవీణ్, సర్వేపల్లి ఇన్‌చార్జ్ బి.సురేష్, సీనియర్ నాయకులు సుందరరామిరెడ్డి, కాశీరావు, చిరంజీవి యువత రాష్ట్ర నాయుకలు ఏటూరి రవికుమార్, కారంపూడి కృష్ణారెడ్డి, అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు మార్కెట్ సురేష్, పవన్‌కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు హరిరెడ్డి, శేఖర్, గుర్రం కిషోర్ బాబు, వీర మహిళలునాగరత్నం, నందిని, కృష్ణవేణి, కస్తూరి, సురేఖ, వాణి, రాజేష్, ప్రశాంత్, మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ మాలిని సత్కరించిన శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్



కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : ప్రపంచ ఎన్జీవో దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్వాహకులు వియంయన్ఆర్ మాలి, ప్రతినిధి హరీష్‌లను శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఘనంగా సత్కరించింది. ఈ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జ్ఞానభారతి ఛారిటబుల్ ట్రస్ట్ గుంటూరు చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా నిస్వార్ధంగా సమాజానికి సేవలందిస్తున్న మాలి, హరీష్‌లు ఎంతైనా అభినందనీయులన్నారు. కరోనా సమయంలో ఎంతోమందికి ప్రాణదానం చేశారన్నారు. అన్నంబండి ద్వారా నిత్యం పేదల కడుపు నింపుతూ సమాజానికి సేవ చేశారన్నారు. వారిని సత్కరించడం తమకెంతో ఆనందంగా వుందని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి తెలిపారు. సేవా రంగంలో ఎంతోమంది మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఇస్తున్న ఈ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కారం లభించడం ఆనందంగా వుందని మాలి, హరీష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కమల్‌కుమార్, వెంకట్రావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధి సేవలను కొనసాగిస్తాం ! వైశ్యులకు అండగా ఉంటాం !!



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య రాష్ట్ర నేత, మాజీ మున్సిపల్ చైర్మన్, ఎయంసి చైర్మన్ దివంగత గ్రంధి యానాదిశెట్టి సేవలను ఆయన కూతురుగా కొనసాగిస్తామని కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య అందరికి హామీ ఇస్తూ ఆకట్టుకుంటున్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 3వ వార్డులోన ఆర్యవైశ్యుల నివాసాలకు మంగళవారం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేత, ఆమె భర్త పోతుగంటి శ్రీకాంత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు వెళ్లారు. గ్రంధి లేని లోటు తాము తీరుస్తూ ఎల్లవేళలా అండగా వుంటామని గ్రంధి కుమార్తె అలేఖ్య హామీ ఇచ్చారు. నీతి నిజాయితీలకు మారుపేరుగా రాజకీయాలు నిర్వహిస్తూ అహర్నిశలు అందరికి అందుబాటులో వున్నారన్నారు. ఆయన బాధ్యతల్ని తాము స్వీకరిస్తామన్నారు. కావలి ప్రాంతంలో మరి ముఖ్యంగా ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా వుంటూ నిలబడతామన్నారు. ఆర్యవైశ్యులు ఎవరు ఎవరికి భయపడాల్సిన పనిలేదన్నారు. సేవ చేసేందుకు మేము వున్నామన్నారు. రానున్న ఎన్నికలలో కావలి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్ధిగా కావ్య కృష్ణారెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. ఆయనకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఆయన ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా వుంటారన్నారు. తమ తండ్రి గ్రంధి యానాదిశెట్టి కావ్యను గెలిపించాలని ఎంతో తపన పడ్డారన్నారు. అయితే ఆయన తపన తీరక ముందే కాలం చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. అందుచేత ఆయన ఆశయాన్ని తాము కొనసాగిస్తామని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య తెలిపారు. ఆమె దంపతులకు ప్రతి నివాసంలో అపూర్వస్వాగతం పలికి ఆహ్వానిస్తున్నారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన నేడే

**ఆత్మకూరు, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో బుధవారం పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9.30గంటలకు ఆత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్‌లో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొంటారని, 11.30గంటలకు మర్రిపాడు మండలం నందవరంలోని శ్రీవిశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారని, మధ్యాహ్నం 3.30గంటలకు ఏపిలగుంటగ్రామం లో జరిగే విజయీభవ యాత్రలో పాల్గొంటారని, అనంతరం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, సాయంత్రం 5.30గంటలకు శెట్టిసముద్రం, చిలకపాడు గ్రామాల్లో జరిగే విజయీభవ యాత్రలో పాల్గొంటారని , అనంతరం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని వారు తెలిపారు.

## భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా యువత చూడాలి




**కావలి రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించేటట్లుగా యువత చూడాలని విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి పిజి సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు తెలిపారు. కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి సెంటర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో యువ సంవాద్, ఇండియా 2047 అనే కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించిన పంచ్‌ప్రాణ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్శిటీ ప్రొఫెసర్ బి.హరిబాబు, పీలేరు గవర్నమెంట్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ యం.వెంకట రమణయ్య, నెల్లూరు జిల్లా యువ కేంద్రం కన్వీనర్ డాక్టర్ ఎ.మహేందర్‌రెడ్డి, కావలి వియస్‌యు పిజి సెంటర్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అనంతరం సి.హెచ్.శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పంచ్‌ప్రాణ్‌లను సరైన రీతిలో అర్థం చేసుకోవాలన్నారు. ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ భారతదేశ ఘనచరిత్ర కొనియాడదగిందన్నారు. నెల్లూరు వియస్‌యు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ యువత సర్వతోముఖాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేస్తూ దేశ పునర్ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ యం.వెంకట రమణయ్య మాట్లాడుతూ పంచ్‌ప్రాణ్ యొక్క ఉద్దేశాన్ని, విశిష్టతను తెలియజేశారు. పంచ్‌ప్రాణ్ మీద విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుకాణాలు, సంస్థల యజమానులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర కార్మిక కమీషనర్ ఆదేశాల మేరకు దుకాణములు, సంస్థల యజమానులు ఈ నెల 29 తేది లోపు వారి సంస్థలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కావలి సహాయ కార్మిక అధికారి ఎస్.హరిబాబు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంస్థలు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. అలా చేసుకోని వారిపై 29వ తేది తర్వాత చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరికలు చేశారు.

# బిసిలకు అత్యంత గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ !



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ బిసిలకు రాజకీయంగా అత్యంత గుర్తింపు కల్పించిందని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరు టిడిపి కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి నిర్వహించిన జయహో బిసి సభ దద్దరిల్లింది. ఈ సభలో కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. టిడిపి బిసిలకు గుర్తింపు ఇస్తే మిగిలిన పార్టీలు కపట ప్రేమ చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడులు బిసిలకు పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికలలో బిసిలందరూ తనకు అండగా వుంటూ మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. రానున్న టిడిపి పాలనలో కావలి నియోజకవర్గంలో బిసిల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. ఇచ్చే పదవులలో 50 శాతం బిసిలకు కేటాయిస్తానన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. బిసిలకు సబ్సిడీ ఇచ్చింది టిడిపి నేనన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి పథం వైపు నడిచేందుకు బిసిలు సహకరించాలన్నారు. మీరు ఇచ్చే మద్దతుతో తనను గెలిపించి వైసిపి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని తరిమి కొట్టాలన్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు తాను కంకణం కట్టుకుంటానన్నారు. ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేసి కావలి నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేయాలన్నారు. ఈ సభలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చెంచలబాబు యాదవ్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, ముదిరాజ్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పి.ఎల్.రావు, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, రాష్ట్ర బిసి సెల్ అధికారి గంజాం రాఘవేంద్ర, యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ రవీంద్రబాబు, వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ ఉప్పు భాస్కర్, అగ్నికుల క్షత్రియ సాధికార సమితి జిల్లా కన్వీనర్ కంచర్ల గణేంద్ర, నూర్‌బాషా జిల్లా సాధికార సమితి కన్వీనర్ షేక్ సుభాన్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, బిసి నేతలు బడుగు వెంకయ్య, గుండ్లపల్లి శివాజీ, ఆవుల రామకృష్ణ, ఉప్పుటూరు బాలగురుస్వామి, కావేటి చినకోటయ్య, తమ్మిశెట్టి రమణయ్య, రావి విజయ్‌కుమార్, ఎన్.శాంతికుమార్, కావేటి శివకుమార్, సోమయ్యగారి రమణ, మారుబోయిన జనార్ధన్, పి.మురళి, ఏటూరి శివ, ఉప్పాల వెంకట్రావు, బూసి రవి, పులుసు వాసు, మాజీ కౌన్సిలర్ కోనంకి మాలకొండయ్య, పసుపులేటి చంద్ర తదితరులు మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో బిసిలను అణగదొక్కారన్నారు. బిసిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినేనన్నారు. తట్టాబుట్టా సర్దుకుపోవడానికి వైసిపి సిద్ధంగా వుందన్నారు. బిసిల బ్రతుకులు మారాలంటే రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పెద్దఎత్తున బిసిలు తరలిరావడంతో ఆ ప్రాంతం బిసిలమయమైంది. కావలి రూరల్ మండలం, కావలి మున్సిపాల్టీ పరిధిలోని బిసి నేతలందరూ తరలివచ్చి పాల్గొన్నారు.

# నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఆర్వో



**ఉదయగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో రాజారమేష్ ప్రేమ్‌కుమార్, తహశీల్దార్ కె.నెహ్రూబాబులు ఎన్నికల విధులు నిర్వహించే నోడల్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.నెహ్రూబాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో పనిచేసిన అనుభవాలను, సూచనలు, సిబ్బంది పనితీరును పరిగణలోకి తీసుకుని మరింత మేలైన సేవలు ఎన్నికల సమయంలో ప్రజలకు అందించాలని సమావేశంలో చర్చించామని తెలిపారు. నోడల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఏ విధంగా సమన్వయంతో బాధ్యతలు నెరవేర్చుకునే విధంగా ప్రయత్నాలు చేయాలని ఆర్వో వారికి సూచించారని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఉదయగిరి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైధానంలో ఉన్న పోలింగ్ బూత్‌ల స్ట్రాంగ్ రూముల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికలను నీటివసతి, మరుగుదొడ్ల వసతి తదితర విషయాలను పరశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ, ఇరిగేషన్ డిఈ చంద్రమౌళి, సాంఘీక సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించిన తహశీల్దార్

**ఉదయగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్, తహశీల్దార్ కె.నెహ్రూబాబులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు హుందాగా వ్యవహరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. పార్టీలకు సంబంధించిన బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించుకుని వారికి ఎన్నికల విధివిధానాలు ఖచ్చితంగా తెలిసే విధంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. అర్హత ఉండి ఓటరు జాబితాలో పేరులేని వారు సంబంధిత అధికారులకు తెలియ జేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో చనిపోయిన వారు ఓటరు జాబితాలో ఉండినట్లయితే వెంటనే సంబంధిత వీఆర్వోకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చింతనబోయిన బయన్న యాదవ్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీపీఆర్‌కు మద్దతు పలికిన జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం మద్దతు తెలిపింది. జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంజి సుధాకర్ ఆధ్వర్యంలో నెల్లూరులోని వీపీఆర్ ఇంటికి చేరుకున్న నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు వడ్డెర కులస్తులు రావడంతో వీపీఆర్ ఇంట కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా గుంజి సుధాకర్ మాట్లాడుతూ తాము వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. అందరికి మంచి చేసే వ్యక్తి వీపీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంజి మనోహర్, కార్యదర్శి వల్లెపు వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు రమా తులసి, బండి రమేష్, వల్లెపు శివాజి, సురేష్, సభ్యులు పాల్గొన్నారు.



# నెల్లూరుకు నీరు వచ్చే పధకాన్ని సర్వనాశనం చేశారు

**పొదలకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోపాటు రూరల్ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే బృహుత్తరమైన తాగునీటి పథకాన్ని వైసిపినాయకులు సర్వనాశనం చేశారని నెల్లూరు తెలుగు యువత ఆరోపించారు. మంగళవారం ఛలో మహ్మదాపురం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో భాగంగా పొదలకూరు మండలం మహ్మదాపురంలోని పంపుహౌస్ దగ్గరకు చేరుకొని నిరసన చేపట్టారు. ఒక దశలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. నెల్లూరు సిటి టిడిపి అభ్యర్ధి డాక్టర్ పొంగూరు నారాయణఆదేశాల మేరకు న ా ం ా య ౕ ం ణ యువసేన, కృష్ణయాదవ్, యశ్వంత్‌రెడ్డి, ఎతిన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, అమర్, నాని, ముస్తక్ హేమంత్, మున్నా, శివారెడ్డి మిత్రబృందాల ఆధ్వర్యంలో 50 టెంపోలలో సుమారు వెయ్యిమంది సంగం బ్యారేజి వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో సంగం బ్యారేజి వద్ద గేట్లు మూసి వేయడంతో ఉద్రికత్తత నెలకొంది. గేట్లు తెరిపించేందుకు నారాయణ యువసేన ప్రయత్నాలు చేశారు. బ్యారేజి అధికారుల నుండి స్పందన లేకపోవడంతో ప్రభుత్వ తీరుపై బారీగా నిరసన చేపట్టారు. నెల్లూరు టు సంగం బ్యారేజి కార్యక్రమం చేపడితే దానిని అడ్డుకునేలా అధికారులు మూసి వేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. సంగం బ్యారేజి వద్దకు నారాయణ యువసేన నాయకులు భారీగా చేరుకొని నిరసన చేపట్టడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు నెల్లూరుకు డ్రింకింగ్ వాటర్ ప్రాజక్టు పనులు టిడిపి హయాంలో 84 శాతం పూర్తి చేశారని మిగిలిన 16 శాతం పనులు ఈ ప్రభుత్వం చేయలేకపోయిందని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని రోజుకొకటి లెక్క చూపిస్తామని వైసిపి పాలనలో చేసిన చేసిన అభివృద్ధి ఒక్కటంటే ఒక్కటి చూపించాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి సూచనలతో 28 డివిజన్లకు సంబంధించిన నారాయణ యువసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పిఎన్‌జి, సిఎన్‌జిలపై వ్యాట్ తగ్గించిన ప్రభుత్వం

**నెల్లూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త-విద్య :** వినియోగదారులకు మేలు చేకూర ్చటంలో భాగంగా రాష్ట్రంలోని సహజవాయువు పై అదనపు విలువ ఆదారిత పన్ను (వ్యాట్) ను గణనీయంగా తగ్గించటం జరిగిందని ఏజీ మరు పి ప్రథమ్ సంస్థ ఎండి అఖిలేష్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రకటించిన వ్యాట్ తగ్గింపుతో రాష్ట్రంలోని పిఎన్‌జి, సిఎన్‌జిల వినియోగదారులకు అదిక మేలు జరుగుతుందన్నారు. దీంతో రాష్ట్రంలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలపై కూడా కొద్దిమేర భారం తగ్గటం జరుగుతుందన్నారు. గతంలో 24.5శాతం ఉన్నవ్యాట్‌ను ప్రస్తుతం ప్రభుత్వం 5శాతానికి తగ్గించటం సంతోషదాయకమన్నారు. ఈ తగ్గింపుతో వ్యాపార, వాణిజ్య, రవాణా, తదితర రంగాల్లో ఘననీయమైన ధరల వ్యత్యాసం వస్తుందన్నారు. గతంలో కిలో గ్యాస్ రూ.93 ఉండేదని, ప్రస్తుతం తగ్గింపుతో 79కే వస్తుందన్నారు. తగ్గిన ధరలు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తాయన్నారు. సిఎన్‌జి, పిఎన్‌జిని రాష్ట్రంలో ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న వ్యాట్ తగ్గింపు నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ తగ్గింపులను నేరుగా వినియోగ దారులకు అందించేందుకు శక్తి వం చన లేకుండా కృషిచేస్తామని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలకు సిఎన్‌జి, పిఎన్‌జి గ్యాస్ లను సరఫరా చేసేందుకు సమర్థవంతమైన, శక్తివంతమైన చానల్‌ను తమ సంస్థ కలిగి ఉందని, గ్యాస్ ఆధారిత వాహనాల వినియోగంతో కాలుష్యాన్ని కూడా నివారించవచ్చన్నారు. ప్రజలు తమను ఆదరించాలని ఆయన కోరారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు కాలువ రెగ్యులేటర్ పరిశీలించిన ఎస్ఇ

**సంగం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సంగం బ్యారేజి ,నూతనంగా నిర్మించిన దువ్వూరు కాలువ రెగ్యులేటర్‌ను తెలుగుగంగా ఎస్ఇ రాధాకృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా రెగ్యులేటర్ పనుల పురోగతిని ఆయన అధికారులతో చర్చించారు. రెగ్యులేటర్ నిర్మాణం గురించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఇరిగేషన్ అధికారులున్నారు.



## నేడు మండల మీట్

బిట్రగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28వ తేదిన మండల పరిషత్ సమావేశ మందిరం నందు ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన నిర్వహించబడుతున్నట్లు ఎంపిడివో జమీవుల్లా తెలిపారు. కావున అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## పసుపులేటి సుధాకర్ ఎమ్మెల్యే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తాడు



**కావలి రూరల్ , ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందిస్తూ కావలి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తప్పకుండా పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలుపొందుతారని పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కొంతమంది పనిగట్టుకుని పసుపులేటి సుధాకర్ ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ నుండి తప్పుకున్నారని వదంతులు సృష్టిస్తున్నారన్నారు. మా సోదరుడు పసుపులేటి సుధాకర్‌కు భంగం వాటిల్లే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అది అంతా కూడా అవాస్తమన్నారు. ఇటీవల పసుపులేటి కుమార్తె నిశ్చితార్థ వేడుకల ఏర్పాట్లలో వున్నందున కావలి నియోజకవర్గానికి రాలేకపోయారన్నారు. అంతమాత్రాన పోటీ నుండి విరమించుకోవడం కాదన్నారు. కావలిలో పసుపులేటి సుధాకర్ ఇటీవల కనీవినీ ఎరుగుని రీతిలో ఒక ముఖ్యమంత్రి సభ జరిగినట్లు సభ నిర్వహించారన్నారు. పసుపులేటి సుధాకర్ చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల కోసం శ్రమిస్తారన్నారు. తన పుట్టిన నియోజకవర్గం కోసం ఎంతోకొంత ప్రజలకు సేవ చేయాలని ఇక్కడ పోటీ చేస్తున్నారని తెలిపారు. అదే తెలంగాణాలో పోటీ చేసినట్లయితే ఇక్కడికి రానవసరం ఆయనకు లేదన్నారు. సుధాకర్ సతీమణి సుగుణమ్మ కూడా పేద ప్రజలకు అండగా వుండాలనే తపన వుందన్నారు. రానున్న ఎన్నికలలో పసుపులేటి సుధాకర్‌ని గెలిపించుకుంటే బ్రహ్మంగారు చెప్పినట్లు కావలి కనకపట్నం అవుతుందన్నారు. ఈ సమావేశంలో పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## టైలర్స్‌డేని విజయవంతం చేయండి



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** టైలర్స్‌డే కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని టైలర్స్ అసోసియేషన్ నేతలు పిలుపునిచ్చారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యం.రమేష్, ఉపాధ్యక్షులు మాల్యాద్రి, ట్రెజరర్ వేణు, జాయింట్ సెక్రటరీ ఆలా శ్రీనాథ్‌లు మాట్లాడారు. బుధవారం ఉదయం 8 గంటలకు ఆర్టీసి బస్టాండ్ సెంటర్ నుంచి ఎవిఎస్ కళ్యాణమండపం వరకు జరిగే ర్యాలీలో ప్రముఖులతో పాటు టైలర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, టిడిపి కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, డిఎస్పీ వెంకట రమణ, ఆర్డీవో శీనానాయక్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. టైలర్స్ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. టైలర్స్ అసోసియేషన్‌కు భవన కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలన్నారు. రెడీమేడ్ దుస్తుల వల్ల టైలర్స్ అందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. టైలర్స్‌కు కూడా రెడీమేడ్ దుస్తులు ఇవ్వగలిగితే మా అందరికి జీవనభృతి కల్పించినవారవుతారన్నారు. 45 ఏళ్లు దాటిన టైలర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేయూత కింద ప్రతి టైలర్‌కు సంవత్సరానికి పది వేల రూపాయలు అందించారన్నారు. రాబోయే ప్రభుత్వాలు కూడా అదే విధంగా ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారుడు మాలకొండారెడ్డి, కార్యదర్శి రెహ్మాన్, సభ్యులు శ్రీహరి, అల్తాఫ్, జమీర్, రసూల్, నారాయణరెడ్డి, రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో విధులు నిర్వహించిన కమిషనర్ కిరణ్ మార్కాపురం బదిలీ



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఇ.కిరణ్ మూడు నెలల పాటు సెలవు వున్న తరుణంలో ఆయనను మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆయన మూడు నెలల పాటు కావలిలోనే వుంటున్నారు. మార్కాపురం కమిషనర్‌గా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో అక్కడ బాధ్యతలు చేపడతానని కిరణ్ తెలిపారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరిన ఎస్ఎన్‌బి, ముస్లిం నేతలు



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎస్ఎన్‌బి సిల్వర్ ప్యాలెస్ అధినేత షేక్ నజీర్‌బాషా కొంతమంది ముస్లిం నేతలతో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి ముసునూరులోని టిడిపి కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. ఎస్ఎన్‌బి షేక్ నజీర్‌బాషాతో పాటు షేక్ కరీముల్లా, బషీర్, నజీర్, నజీముద్దీన్, ఇబ్రహీం తదితర ముస్లిం నేతలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ ఎన్నికలలో తనను గెలిపించేందుకు కంకణం కట్టుకుని ముందుకు వస్తున్న ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లింలు తనపై చూపుతున్న ప్రేమ పూర్వజన్మ సుకృతమన్నారు. ఫిబ్రవరి 5వ తేదిన టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. అతి తక్కువ సమయంలో ముస్లింలతో అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవాలని జామీయా మసీదులో దువా చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. మనందరం కలిసి మన కావలిని కాపాడుకుందామన్నారు. ముస్లింలు అంతా ఒకే తాటిపై నిలబడి ఈ మహాకార్యంలో పాల్గొనాలని మన కావలి గడ్డను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌బి సిల్వర్ ప్యాలెస్ అధినేత నజీర్‌బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కష్టపడి కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అభద్రతా భావంలో వున్న ప్రతి ఒక్కరికి కావ్య కృష్ణారెడ్డి అండగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మస్తాన్‌బాషా, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు రహీం, ఖమర్‌బాబు, రజీ అహ్మద్, షబ్బీర్, అల్తాఫ్, చానా, మన్సూర్, పర్వేజ్, షబీనా, రోషన్, నన్నుసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల్లో రాగి పిండిని పరిశీలించి ఎంఈవో-2




**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న సివిల్ సప్లయిస్ గోదాములకు సోమవారం రాగి పిండి, బెల్లం, తదితర వస్తువులు చేరుకున్నాయి. వీటి తయారీ తేది, తదితర విషయాలను కోవూరు ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ నిశితంగా పరిశీలించారు. గోదాములో ఉన్న రాగి పిండి, బెల్లం ఫిబ్రవరి 5వ తేది మానిఫాక్చరింగ్ తయారీ తేది వేసి ఉందని, రెండు నెలలులోగా వీటిని వాడుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో గీతాంజలి క్రీడాకారుని ప్రతిభ



**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** మహారాష్ట్ర నాందేడులో ఇటీవల నిర్వహించిన పెన్‌కాప్ సిలాట్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ సీఎస్ఈ విద్యార్థి కె. జర్మియ శోభిత్ రెండు కాంస్య పథకాలు కైవసం చేసుకుని గీతాంజలి పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాందేడులో నిర్వహించిన నేషనల్ పెన్‌కాప్ సిలాట్ ఫెడరేషన్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించి అనంతరం జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మరో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని తన ప్రతిభను నిరూపించుకున్నాడన్నారు. ఈ సందరభంగా మంగళవారం కళాశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి క్రీడాకారుల కోటాలో తన సత్తా చాటి అస్సాం రైఫిల్స్‌లో ఎంపికై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని మరింత వెలికి తీసేందుకు కళాశాల యాజమాన్యం అన్ని వసతులను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, సహాయ పీడీ వి. హరిప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## పోలంరెడ్డి ఘన నివాళులు



**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని సాయి బాబా మందిరం ప్రాంతానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు టైలర్ కృష్ణ సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. కృష్ణ పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నేతలు శివప్రసాద్‌రెడ్డి, బాల రవి, నాటక రాణి వెంకట్, షేక్ సాధిక్, గౌతమ్ కుమార్, ఉయ్యూరు వేణు, సిద్దార్థ రెడ్డి, షేక్ అహ్మద్‌బాషా, షేక్ సన్ని తదితరులు ఉన్నారు.

## టీడీపీలో చేరిన దయాకర్



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజను అక్కచెరువుపాడుకు చెందిన మాజీ సర్పంచ్ శనగల దయాకర్ వారి మిత్రబృందం, మంగళవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి శ్రీధర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జనసేనలకి అండగా నిలబడతామని పార్టీలో చేరేవారు చెప్పడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. రూరల్ నియోజకవర్గ చరిత్రలో కనివినీ ఎరుగనిరీతిలో భారీ మెజార్టీతో టీడీపీ విజయం సాధించబోతోందని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో బత్తల కృష్ణ, కూకటి హరిబాబుయాదవ్, బాణాల ఉదయ్, శనగల శ్రావణ్, శ్రీపతి గోపాల్, శ్రీపతి నాగేంద్ర, దార అనిల్, మోచర్ల శీనయ్య, మోచర్ల వెంకయ్య, కమతం పెంచలప్రసాద్, బాణాల సురేంద్ర, బాణాల మస్తాన్, బాణాల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి కన్వెన్షన్ సెంటర్‌లో కోవూరు వైసీపీ నేతలు




**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గం నేతలు హాజరయ్యారు. వీరిలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల సచివాలయ కన్వీనర్లు కె. ప్రసాద్, కె. నవీన్‌రెడ్డి, బి. వెంకటరమణయ్య, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైకరెక్టర్ తిరుపతి, ఎంపీటీసీ సభ్యులు ఉదయ్‌భాస్కర్, తదితరులు ఉన్నారు.

## సోమిరెడ్డి వలనే గొడవ- వైసీపీ నేతల ఖండన



**మనుబోలు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండలంలోని కట్టువపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఘర్షణలకు టీడీపీ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కారణమని ఆ గ్రామ వైసీపీ నాయకులు గుండాల ఆదినారాయణ ఖండించారు. స్థానిక వైపీపీ కార్యాలయంలో మంగళవారం వైకాపా నాయకులు ఆధ్వర్యంలో మనుబోలులో ఆ గ్రామ ఘర్షణల గురించి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి సోమిరెడ్డి రావడం వల్ల ప్రశాంతమైన కట్టువపల్లి గ్రామంలో వివాదస్పందంగా మారిందని ఆదినారాయణ ఆరోపించారు. గతంలో చిన్న గొడవలు జరగలేదని, సోమిరెడ్డి అడుగుపెట్టినందు వలన గొడవ చోటు చేసుకుందని తెలిపారు. ఒక నాయకుడిగా గొడవ జరుగుతుంటే సర్దుబాటు చేయకుండా ఒక ఎస్సీ కుర్రాడిని దగ్గరుండి సోమిరెడ్డి కొట్టించాడని ఆదినారాయణ విమర్శించారు. ఇలాంటి గొడవలు సృష్టించి చిల్లర రాజకీయాలు చేయవద్దని, హితవు చెప్పారు. దీనికి తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. నెట్‌క్యాప్ డైరక్టర్ డాక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీకి వచ్చిన చంద్రమోహన్‌రెడ్డి గ్రామస్తులను రెచ్చగొట్టి దళిత యువకుడిని కొట్టించాడని ఆరోపించారు. ఈ చర్యను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇన్ని సంవత్సరాల్లో ఏ రోజు కట్టువపల్లిలో చిన్న తగాద కూడా జరగలేదని, సోమిరెడ్డిపైన గడ్డపారతో హత్యాయత్నం చేశాడని ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సర్పంచ్ జానకి రామరెడ్డి ఇంటిని చుట్టముట్టడం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏమిటని నిలదీశారు. 2024 ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది ఖాయమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి అవుతారని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయవద్దని ఆయన హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు సన్నారెడ్డి జానకి రామిరెడ్డి, పోచారెడ్డి అశోక్‌రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ ధర్మదాయ శాఖ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా

**శ్రీ వాకాటి సంజీవి శెట్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్**

జిఎన్‌టి రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, నెల్లూరు నగరం, యస్.పి.యస్.ఆర్. నెల్లూరుజిల్లా

**టెండర్ ప్రకటన**

పై సంస్థ యొక్క ఖాళీ స్థలము నందు తాత్కాలిక షాపులు దేవదాయ శాఖ షరతుల ప్రకారం నిర్మించుకొనుటకు ఖాళీ స్థలము లైసెన్సుకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలిచి వున్నారు. ఆసక్తి కలిగిన వారు క్రింది వెబ్‌సైట్ నందు టెండర్ వివరములు చూడవచ్చును.

వెబ్‌సైట్ అడ్రస్: https://tender.apeprocurement.gov.in

ఇట్లు: ఈఓ కమ్ కరస్పాండెంట్


## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాగమాస మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు. ఉభయకర్తలుగా డి. మల్లికార్జున, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## జగన్‌కి ఓటమి భయం



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని సర్వేలు వెల్లడిస్తుండడంతో జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపాడు. మంగళవారం నగరంలోని 40వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పలు ప్రాంతాల్లో శ్రీనివాసులురెడ్డి పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ శాడిజాన్ని భరించలేక ఈ ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులందరూ టీడీపీలో చేరుతున్నారని ఆరోపించాడు. మంచి మనస్సున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరడంతో నెల్లూరుజిల్లాలో పదికి పది సీట్లు టీడీపీ గెలుస్తుందన్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర, యువత భవిష్యత్తు అంధకారం నుంచి బయటపడుతుందన్నాడు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తికి ఓటువేసి నారాయణని గెలిపించాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో గండవరం నాని, గుమ్మడి రాజ్‌వారి, తుమల కృష్ణ, ఆమని, శర్వాణి, ధనలక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నాయకులకే కండువాలు- టీడీపీ ఖండన

**మనుబోలు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మనుబోలులో రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైకాపా కండువాలు కప్పుకున్న వాళ్ళు వైకాపా కార్యకర్తలు, నాయకులేనని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురం టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి 70కుటుంబాలు టీడీపీ వీడి వైకాపాలో గత ఆదివారం మంత్రి సమక్షంలో చేరిన పార్టీ పిరాయింపు పైన ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. చేరిన వీళ్ళలో ముగ్గురు నలుగురు టీడీపీ కార్యకర్తలే తప్ప మిగతా వారంతా వైసీపీ వాళ్లేనని రామిరెడ్డి తేల్చి చెప్పారు. వీలలో కొందరు పలు దఫాలు మినిష్టర్, వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలను మీడియా దృష్టికి చూపించారు. తమ పార్టీలో ఉన్న కన్నా సుబ్బయ్య అనే వ్యక్తి ఐదు సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వైసీపీ నాయకుల కళ్లల్లో పడకుండా, ఎప్పుడుపత్రికల్లో పేరు కూడా ప్రచురితం కాలేదని తెలిపారు. వీళ్ళతో పాటు ముస్లింలు, యాదవులు వైసీపీ వాళ్ళు ఉన్నారని, వారు దిగిన మంత్రి వేసిన కండువ ఫొటోలను ప్రెస్‌మీట్‌లో చూపించారు. పశువుల బందెల దొడ్డి స్థలాన్ని ఇంటికి కలుపుకుని వాళ్ళకు సహకరించినందుకు వైసీపీలో కొందరు కండువాలు వేసుకున్నారని రామిరెడ్డి వివరించారు. రాబోవు రోజుల్లో ఎన్నికలకు ముందు మనుబోలులో వైకాపా నుండి సీనియర్ నాయకులు తమ పార్టీలో చేరతారని, ఈ సందర్భంగా రామిరెడ్డి చెప్పారు. అనంతరం టీడీపీ నాయకులు దండు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు నాయకులు మాత్రమే టీడీపీని వీడి వైకాపాలో చేరారని, అందరూ టీడీపీ వాళ్ళు కాదని, వైసీపీ వాళ్లేనని చెప్పారు. మా వీధిలోకి వస్తే నిరూపిస్తానని ఛాలెంజ్ చేశారు. ఇదే సమయంలో చేనేత కార్మిక విభాగం నాయకులు ఆశం సురేష్ మాట్లాడుతూ నా కొడుకు ఆశం సుమన్ వైసీపీలో చేర్చుకుని తండ్రి, కొడుకుల మధ్య రాజకీయ చొచ్చుపెడుతున్నారని ఆరోపించారు. తన ఇంటి తాళం పగలగొట్టించి తన కొడుకుకు ఒత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులు పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావుల అంకయ్య, కే.రమేష్‌రెడ్డి, కే.సుధీర్‌రెడ్డి, రాయపాటి కిరణ్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో అడిషనల్ ఎస్‌పి



**కోవూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నిలకు సంబందించి ఎన్నికల విదులకు వచ్చే సిఆర్‌పిఎఫ్ ,పోలీసులకు సంబందించి వసతి తదితర ఏర్పాట్లు పై మంగళవారం సాయింత్రం అడిషనల్ ఎస్‌పి బి .శ్రీనివాసరావు పరిశీలన చేపట్టారు. స్దానిక బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరం శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల రూములను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిఎస్‌పి వీరాంజనాయరెడ్డి ,కోవూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ గంగాదర్‌గౌడ్, తదితరులున్నారు.

## సోమిరెడ్డి ఖబడ్దార్.... వైసిపి నాయకులు హెచ్చరిక



**పొదలకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** వైసిపి కార్యకర్తలు జోలికి వస్తే ప్రతి ఘటిస్తామని ఎంత దూరమైనా కార్యకర్తల కోసం అండగా నిలబడతామని వైసిపికార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ అంటు మండల వైసిపి అగ్రనాయకులు హెచ్చరికలు జారి చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం సాయింత్ర మండల వైసిపినేతలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోగినేని గోపాల్‌రెడ్డి ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతు మనుబోలు మండలం కట్టుపల్లి గ్రామానికి చెందిన ఒక దళిత వైసిపి కార్యకర్త అయిన వెంకటయ్యాపై సోమిరెడ్డి ఆద్వర్యంలో టిడిపినాయకులు దాడి చేశారని ఇది దారుణమని వారు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వైసిపి కార్యకర్త ఇంటిముందు కట్టుకున్న ప్లెక్సీలు చించి ప్రశ్నించిన వెంకటయ్యాపై దాడి చేసి వారి వికృత చేష్టలను ప్రదర్శించారని అన్నారు. ఆపై వెంకటయ్యే సోమిరెడ్డిపై దాడి చేసేందుకు యత్నించాడని కేసు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని వారు ఎద్దేవచేశారు .మానాయకుడు కాకాణి గోవర్దన్‌రెడ్డి నిత్యం గ్రామాలాలలో తిరుగుతున్నాడని అనునిత్యం ప్రజల మద్య ఉంటారని ఎక్కడ కూడా వాగ్వివాదం కాని, ఘర్షణలు కాని తల ఎత్తలేదని వారు గుర్తు చేశారు. అటువంటి కాకాణి క్రమశిక్షణలో ఉన్న మమ్మల్ని రెచ్చగొడితే సోమిరెడ్డి ఒక 2 గ్రామంలో కూడా తిరగలేడని ప్రతిఘటిస్తామని సోమిరెడ్డి ఖబడ్దార్, ఖబడ్దార్ అంటు మండల అగ్రనాయకులందరు ముక్తకంఠంతో ఆగ్రహం వెళ్ల బుచ్చారు. సోమిరెడ్డికి టిడిపి విడుదల చేసిన మొదటి జాబితాలో స్దానం లేకపోవడంతో ఫ్రస్టేషన్‌కు గురైయ్యాడని మళ్లీ జాబితాలో అయినా అవకాశం దక్కాలనే దురాలోచనతో వార్తలలోకి ఎక్కాలని ప్రయత్నిస్తున్నాడని దిగజారుడు రాజకీయాలకు పూనుకున్నాడని ఇది సోమిరెడ్డి రాజకీయ జీవితమని వారు దుయ్యబట్టారు. అన్ని సార్లు ఓడిపోయి ఇప్పటికి అతని ప్రవర్తనలో వ్యవహార శైలిలో ఏ మాత్రం మార్పులేదని అడ్డంగా దొంగదారిన సీటు పదవులు పొందాలనే దురాశతో ఆయన ప్రవర్తిస్తున్నాడని మరొక్కమారు వైసిపి కార్యకర్తల జోలికి వస్తే వైసిపి తడాకా చూపిస్తామని ఘటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో మండల అగ్రనాయకులు స్వర్ణాశేఖర్, మందిరెడ్డి రమణారెడ్డి, ఓకోటి లక్ష్మీనారాయణ, పెదమల్లు రమణారెడ్డి, బొల్లినేని భారతమ్మ, ముస్లీం నాయకుడు ఖాదర్‌భాషా, అంజాద్‌భాషా, కొంగి లక్ష్మయ్య , కొంగి శ్రీనివాసులు, బసవనూరు హరిప్రసాద్, బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్యనేత వాయిగుండ్ల శ్రీనివాసులు మృతి



**బుచ్చి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి చెందిన ఆర్యవైశ్యనేత వాయి గుండ్ల శ్రీనివాసులు (55) అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఆయన తెలుగుదేశం పార్టీలో, వైసిపిలోను నాయకుడుగా పనిచేశారు. మంచి వ్యక్తిగా పలు ఆద్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్తిక మాసంలో పార్కులో శివలింగం ఏర్పాటు చేసి పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు చేశారు. ఆయన మృతి విషయం తెలిసి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపినాయకులు, వైసిపి నాయకులు దిగ్భ్రాంతికి గురైయ్యారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వైసీపీకి గుడ్‌బై చెప్పిన కోడూరు కమలాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వంటి సౌమ్యుడు పార్టీకి రాజీనామ చేయడం చాలా బాదేసిందని కోడూరు కమలాకర్‌రెడ్డి అన్నారు. జిల్లాలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా వీపీఆర్ సొంత నిధులతో అనేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని వైసీపీ నుంచి వెళ్లగొట్టేలా జిల్లా నేతలు చేసిన కుట్ర సహించలేక వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. మార్చి2వ తేదీ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. మాగుంట లేఅవుట్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు.

## పశు సంవర్ధక పథకాలపై పాడి రైతుల్లో అవగాహన



**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు ప్రవేశపె డుతున్న వివిధ పథకాలపై వారిలో అవగాహన అవగాహన పెంచేలా పశు వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు, ఇనమడుగు గ్రామాల్లో ఉన్న పశు వైద్యశాలలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక శాంతి నగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో ఉన్న పశుసహాయకులు వారి వారి పరిధిలో పాడి రైతులకు పశు విజ్ఞాన బడి, తదితర అంశాలపై అవగాహన పెంచేలా చూడాలన్నారు. అదేవిధంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా పాడి రైతుల్లో కృత్రిమ గర్భధారణపై మరింత అవగాహన కల్పించి మేలు జాతి పశు ఉత్పత్తికి తోడ్పడేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇటీవల బర్డ్ ఫ్లూ సోకిన గు మ్మలదిబ్బ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిపై సందర్భంగా ఆయన డాక్టర్ కృష్ణమౌర్యతో చర్చించారు. అదేవిధంగా పశు భీమా కార్డులను త్వరితగతిన పాడి రైతులకు అందించేలా పశు వైద్యులు, పశు సహాయకులు చొరవ తీసుకోవాలన్నారు.

## వైభవంగా కన్యకా పరమేశ్వరి 15వ ప్రతిష్ఠా వార్షికోత్సవం



**కోవూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం అమ్మవారి 15వ ప్రతిష్ఠా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని దేవతా మూర్తులకు స్వపన కార్యక్రమం , 108 కలశాలతో మండపారాధన, సర్వదేవతా హోమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంణంలో మహా కుంభాషిషేక పూర్ణాహుతి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 కలశాలలోని జలాలతో అభిషేక పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త సేకరణ బండ్లకు..జగన్ పాటా..?



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** కేంద్రం, ప్రధాని నరేంద్రమోదీ నగరంలో చెత్తను తొలగిం చేందుకు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చెత్తబండ్లను అందించడం జరిగిందని, ఆ వాహనాలకు జగన్ పాట పెటుకోవడం సిగ్గుచేటని, సొమ్మొకడి సోకొకడిది అన్నచందాన వైసీపీ ప్రభుత్వం, జగన్ పరిపాలన సాగుతోందని భారతీయ జనతాపార్టీ రాష్ట్రమోర్చాల ఇన్‌చార్జ్ పుట్టేటి సురేంద్రరెడ్డి ఎద్దేవాచేశాడు. మంగళవారం నగరంలోని చిన్నబజారు, ములుమూడి బస్టాండు సెంటర్లలో బీజేపీ ప్రజాపోరుయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి రూ. ఐదున్నర కోట్లు అప్పు చేసిందని, ఆ ధనాన్ని ఎక్కడ ఖర్చు చేసిందో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదువేల కిలోమీటర్లుకి పైగా జాతీయ రహదారులు ఉన్నాయని, మరోనాలుగు వేల కిలోమీటర్లు కేంద్రం కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల మరమ్మత్తుల కోసం కేంద్రం ప్రత్యేక నిధులను ఇప్పటికే కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ఇక్కడ పనిచేస్తున్న బంగారు పనివారికోసం విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. దేశంలో ప్రజల సంతోషం కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం పని చేస్తుంటే, ఈ రాష్ట్రంలో మాత్రం వైసీపీ కార్యకర్తలకోసం జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రావు, యశ్వంత్‌సింగ్, హర్షవర్ధన్, నూకల బాలసుబ్రమణ్యం, కెవి సుబ్రమణ్యం, నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌ని కలిసిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త -వైద్యం** రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన తరుణంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా అబ్దుల్‌అజీజ్‌ని కలిశాడు. నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్‌అజీజ్ నివాసానికి శ్రీధర్‌రెడ్డి చేరుకుని ఆయనకి శాలువాకప్పి, పూలబొక్కే ఇచ్చి సన్మానించాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ఆయన తిరుగులేని మెజార్టీతో గెలవాలన్నాడు. ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు ఉన్నారు.

## పేదల అభ్యున్నతే మోదీ ధ్యేయం

**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాడని భారతీయ జనతపార్టీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్ తెలిపాడు. మంగళవారం నగరంలోని రామలింగాపురం, ముత్యాలపాళెంలలో బీజేపీ ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల నిధులను ఈ వైసీపీ ప్రభుత్వం దారిమళ్ళించిందని ఆరోపించాడు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి లేకున్నా పేద బడుగు, బలహీనవర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కేంద్రం పేదలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నాడు. అభివృద్ధితోపాటు పేదలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రవీణ్ వెల్లడించాడు. స్వచ్ఛభారత్ మిషన్ వాతావరణం, అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు, అందరికి విద్య, వైద్యం అందించడానికి ప్రధాని నిరంతరం కృషి చేస్తున్నాడన్నాడు. 26లక్షల గృహాలను కేంద్రం కేటాయిస్తే వాటిని కూడా తామే ఇస్తున్నట్లు జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నాడు. నిరుపేదలకు కుటుంబంలోని ప్రతిఒక్కరికి ఐదుకేజీల బియ్యం, అంత్యోదయ పథకం కింద 30కేజీల బియ్యం, అమృత్ పథకం కింద రూ.200లకే కొళాయి కనెక్షను అందచేస్తోంద న్నాడు. కేంద్రం రాష్ట్రప్రజలకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా, రాష్ట్రం ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టకపోవడం దారుణమన్నాడు. ఈ కార్యక్రమంలో చిలకపాటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, మండ్ల ఈశ్వరయ్య, రఘునాథరాజు, యాకసిరి ఫణిరాజు, ఎన్సీ పెంచలయ్య, గంటా విజయశ్రీ, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** బాల్య వివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని హెచ్ఓడి గైనకాలజిస్ట్ డాక్టర్ గీతాలక్ష్మి ఆదేశించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ షేక్ ఖాదర్‌వలి అధ్యక్షతన మాతాశిశు మరణాలను తగ్గించేందుకు మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాలక్ష్మి మాట్లాడుతూ యుక్తవయస్సులో గర్భం ధరించటం చాలా ప్రమాదమన్నారు. 18ఏళ్ళు దాటేంతవరకు వివాహం చేసుకోకూడదని సూచించారు. ఒకవేళ 18ఏళ్లలోపు వివాహం జరిగినా గర్భం ధరించకుండా, తాత్కాలికంగా గర్భనిరోధక పద్ధతులు పాటించాలని సూచించారు. గర్భిణీ అయిన వెంటనే ఎఎన్ఎంలు, ఆశాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వైద్యపరీక్షలుఏ నెలనెలా చేయించుకోవడం తప్పనిసరి అన్నారు. ప్రసవం ఆసుపత్రిలోనే జంగాలని అప్పుడే తల్లిబిడ్డలకు క్షేమంగా ఉంటారన్నారు. గర్భ సమయంల రక్తహీనత, రక్తపోటు, మధుమేహం లాంటి ప్రమాద సూచికలని, వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుని ముందుగా హాస్పిటల్‌లో చేరాలన్నారు. సిజేరియన్ వైద్యుడి సలహా మేరకు మాత్రమే చేయాలన్నారు. సాధారణ కాన్పులకు మాత్రమే అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అందరూ ఆరోగ్యశ్రీ, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, ఎంసిపి కార్డు తీసుకునివచ్చినట్లయితే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. డాక్టర్ లక్ష్మి, డాక్టర్ హేమంత్, డాక్టర్ నిరంజన్, డాక్టర్ నవీన్, డాక్టర్ రామకృష్ణ, మంజులమ్మ, బి శ్రీనివాసరావు, రమేష్, సహన తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం మద్యంతో వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఆయన ప్రవేశపెట్టిన జె బ్రాండ్ మద్యంతాగి అనేక కుటుబాలు రోడ్డునపడ్డాయని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు మండిపడ్డాడు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మధు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు కొనసాగిస్తున్నారన్నాడు. అయితే మద్యం దుకాణాల్లో మాత్రం నగదు లావాదేవీలు చేస్తున్నాడని ఆరోపించాడు. వచ్చిన ధనాన్ని ప్రభుత్వ ఖజానాకు కాకుండా, హైదరాబాదులో ఉన్న లోటస్ పాండ్‌లోని నివాసానికి తరలించుకుంటున్నాడన్నాడు. పేరుకే ప్రభుత్వ దుకాణాలని, అందులో అమ్మేవన్నీ నాసిరకం బ్రాండ్ల సారానేనని మధు వివరించాడు. మద్యం అమ్ముకుంటూ వచ్చిన ధనాన్ని పోగేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో జగన్ చెలగాటమాడుతున్నాడని విమర్శించాడు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పిచ్చిమందు తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, దాంతో అనేక నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. తక్షణమే నాసిరకం మద్యం అమ్మకాలను ఆపేయాలని ఆయన డిమాండ్‌చేశాడు. లేని పక్షంలో త్వరలో మద్యం దుకాణాల వద్ద ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించాడు. ఈ సమావేశంలో నాయకులు కొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5కోట్లతో అభివృద్ధి..ఎక్కవవేసిన గొంగళి అక్కడే



**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మాజీమంత్రి పొంగూరు నారాయణ రూ.5వేలకోట్లతో నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాడని, వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ అభివృద్ధి అంతా ఎక్కడవేసిన గొంగళి అన్నచందాన అయిపోయిందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు సింధూర విమర్శించారు. మంగళవారం నగరంలోని 44, 46వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో సింధూర పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేసిన అభివృద్ధిని, వైసీపీ వైఫల్యాలను వివరిస్తూ, కరపత్రాలను అందిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా నారాయణనే గెలిపించుకుంటామని స్థానికులు చెపుతున్నారన్నారు. గతంలో తెలియక మోసపోయామని ఈసారి ఎట్టి పరిస్థితుల్లో టీడీపీకి ఓటువేస్తామంటున్నారని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులతో దాదాపు 90శాతం పూర్తిచేసిన పనులను వైసీపీ పూర్తిగా నిలిపివేసిందన్నారు. దీంతో నగరాభివృద్ధి అంతంత మాత్రమేనని ఆమె వెల్లడించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలేలేవన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే మిగిలిపోయిన పనులన్నీ తిరిగి పూర్తిచేస్తామని ఆమె హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టి సత్య నాగేశ్వరరావు, ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీవిని ఎరుగని మెజార్టీతో విజయం సాధిస్తా- కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసిన కోడూరు కమలాకర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని కోడూరు కమలాకర్‌రెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ మరో ఎందు రోజుల్లో ఇదే క్రమంలో వైఎస్సాంసీపీని మరో కీలక నేత వీడనున్నట్లు పేర్కొన్నారు. రూరల్‌లో చరిత్రలో ఎన్నడూ లేని రికార్డు మెజార్టీతో గెలుస్తామన్నారు. జిల్లాలో పదికి పది స్థానాలు రెండు ఎంపీ స్థానాలు గెలిచి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మార్చి2వ తేదీ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు వైసీపీలోని చాలా మంది కీలక నేతలు టీడీపీ కండువా కప్పుకోనున్నారని అన్నారు.

## కందుకూరు తెలుగుదేశం టికెట్ యాదవులకు కేటాయించాలి

**ఉలవపాడు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం టికెట్ యాదవ అభ్యర్థికి అవకాశం కల్పించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుండి వెన్నుదన్నుగా ఉన్నటువంటి యాదవులకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలను ఒంగోలు పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి, కందుకూరు నియోజకవర్గం నుండి యాదవులకు అవకాశం కల్పిస్తే తెలుగుదేశం పార్టీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కులం యాదవ కలం అని, అలాంటి కులానికి తెలుగుదేశం పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ జనాభా దామాషా ప్రకారం మూడు సీట్లు తప్పనిసరిగా కేటాయించాలని లేనియెడల భారత చైతన్య యు వజన పార్టీ ఆధ్వర్యంలో బలమైనటువంటి బీసీ అభ్యర్థులను నిలబెట్టి యాదవుల సత్తా చాటుతామని తెలి పారు. గత ఎన్నికల్లో కూడా జిల్లాలో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా అవమానపరిచారని ఇప్పుడు కూడా అదే జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోనాల్సి వస్తుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కందుకూరు అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వీపీఆర్‌కు ఆహ్వానం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** మార్చి3 నుంచి మార్చి 16వరకు శ్రీకాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవం జరుగున్న నేపథ్యంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మల్లిఖార్జున ప్రసాద్, ఆలయ చైర్మన్ అంజురు శ్రీనివాసులు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి వచ్చిన అసిస్టెంట్ కమీషనర్ మల్లిఖార్జున ప్రసాద్, ఆలయ చైర్మన్ అంజుల శ్రీనివాసులు, అర్చకులు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌తో భేటీ అయిన పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డిని టీడీపీ జోన్-1 కోఆర్డినేటర్ పెళ్లకూరు శ్రీనివాసు లురెడ్డి మర్యాదపూర్వకంగా కలి శారు. మినీ బైపాస్‌లోని వీపీఆర్ శ్రీనివాసంలో కలిసిన పెళ్లకూరు శ్రీనివాసు లురెడ్డి ఆయనతో పలు అంశాలపై చర్చించారు. మార్చి2న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నా యుడు సమక్షంలో వీపీఆర్ టీడీపీలో చేరడం సంతోషకరమని అన్నారు. ఈ మేరకు భారీ ఎత్తున ఏర్పా ట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యలపై మంతనాలు వీరిరువురి మధ్య సాగాయి.

## ఉదయగిరిలో బాల్యవివాహాల వ్యతిరేక కమిటీ విచారణ



**ఉదయగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి గ్రామంలో జరిగిన బాల్యవివాహంపై బాల్యవివాహాల వ్యతిరేక కమిటీ పర్యటించారు. వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన ఇత్తడి అజయ్‌కుమార్ అనే వ్యక్తి బాల్య వివాహం చేసుకున్నట్లుగా ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తనిఖీకి వచ్చినట్లు ఉదయగిరి శిశుసంక్షేమ అధికారి లావణ్య తెలిపారు. ఈ క్రమంలో బాలిక గర్భవతియై మగబిడ్డకు కాన్పునిచ్చిందని, పుట్టిన బిడ్డను చూడటానికి తండ్రి నిరాకరించాడని చుట్టుపక్కల వారిని తగిన విధంగా విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్యపాలెం పంచాయతీ వీఆర్వో వెంకట్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసిన ముక్కాల



**నెల్లూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్త-విద్య** శ్రీ పొట్టి శ్రీరాములు అర్బన్ ఆర్యవైశ్యసంఘం, అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేట శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 10, ఇంటర్ చదువుతున్న సుమారు 1500మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అద్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు పంపినీ చేసిన కిట్స్‌లో పెను న్లు, పెన్సిల్స్, ప్యాడ్స్, స్కేల్స్ అన్నీ వస్తువులను అమ్మవారి పాదల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలనేఇలా చేయటం జరిగిందన్నారు. మార్చి నెలలో నిర్వహించనున్న 10వ తరగతి, ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల్లో అందరూ మంచిగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. ఈ వితరణ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అర్బన్ ఆర్యవైశ్యసంఘం నాయకులకు, అప్పల సుశీలమ్మ పౌండేషన్ నిర్వాహకులు అప్పల రాజ్‌కుమార్, ధిలీఫ్‌కుమార్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు బైసాని జ్యోతి ప్రసాద్, కోశాధికారి వోమ్మిన ఈశ్వరమురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు పేర్ల సీతారామారావు, ఆలయ చైర్మన్ శ్రీరామ్ సురేష్, సుంకు మనోహర్, వైభవ్ శ్రీనివాస్, ఫనీంద్ర, సతీష్, నున్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు.